UTF
ఆం.ప్ర. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
A.P.UNITED TEACHERS' FEDERATION
Ph No: 27677242 Fax No: 27650366 email: aputf2000@yahoo.com

**ప్రచురణార్థం** తేది. 29.11.2011

# ఉపాధ్యాయుల సమస్యలపై 7న యుటియఫ్ "చలో అసెంబ్లీ"

అప్రెంటిస్ ఉపాధ్యాయుల జీతంపెంపు, పండితుల, పిఇటి పోస్టులు అప్‌గ్రేడేషన్, స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు, ఎయిడెడ్ మున్సిపల్ ఉపాధ్యాయుల ప్రధాన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ **ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్)** ఆధ్వర్యంలో **డిసెంబర్ 7న ఉపాధ్యాయుల చలో అసెంబ్లీ** కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్.నారాయణ, ఐ.వెంకటేశ్వర రావు, రాష్ట్ర కార్యదర్శి సి.హెచ్.రవి ప్రకటించారు.

ప్రతి ఉపాధ్యాయుడు తమ సమస్యలు పరిష్కరించాలని స్వయంగా ముఖ్యమంత్రికి లేఖలు వ్రాయాలని రాష్ట్ర కార్యవర్గం నిర్ణయం మేరకు నవంబరు 15 నుండి 30 వరకు ముఖ్యమంత్రి గారికి **"2లక్షల పోస్టు కార్టు క్యాంపైన్"** నిర్వహించడం జరిగిందని, యిప్పటికి సుమారు లక్షకార్డులు ముఖ్యమంత్రికి పోస్టు చేసామని, అయినప్పటికి ప్రభుత్వంలో స్పందన లేనందున రెండోదశ పోరాట కార్యక్రమంగా వేలాది మందితో చలో అసెంబ్లీ నిర్వహిస్తున్నట్లు వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

**పరిష్కరించాల్సిన డిమాండ్లు:**

1. డిఎస్‌సి 2008 ఉపాధ్యాయుల అప్రెంటిస్ సర్వీస్‌కి టైమ్ స్కేల్‌లో ప్రారంభ వేతనం చెల్లించాలి.
2. నెలకి ₹ 398తో పని చేసిన స్పెషల్ టీచర్ సర్వీస్‌కి నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలి.
3. యాక్ట్ 37/2005 సవరించి ఎయిడెడ్ టీచర్ల అన్ ఎయిడెడ్ సర్వీస్‌కి రక్షణ కల్పించాలి.
4. పండిట్, పిఇటీ పోస్టులను స్కూల్ అసిస్టెంట్ పోస్టులుగా అప్ గ్రేడ్ చేయాలి.
5. యాక్ట్ 1/2005 రద్దు చేసి అప్‌గ్రేడెడ్ పండితుల జీతాలకు రక్షణ కల్పించాలి.
6. గిరిజన, ఎయిడెడ్ పాఠశాలల్లోని అప్రెంటిస్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్ల ఇవ్వాలి.
7. మున్సిపల్ టీచర్లకు సర్వీస్ రూల్స్ ప్రకటించాలి.
8. గిరిజన పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రమోషన్‌లు ఇవ్వాలి.
9. ఎయిడెడ్ స్కూళ్ళలో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి, ప్రమోషన్‌లు ఇవ్వాలి.
10. విజయవాడ, విశాఖ కార్పొరేషన్ ఉపాధ్యాయుల జీతాలు 010 పద్దుతో చెల్లించాలి.
11. ఎంఇఓ, డిప్యూటీ ఇఓ, జెఎల్, డైట్ లెక్చరర్ పోస్టులకు ప్రమోషన్‌లు ఇవ్వాలి.
12. మహిళా టీచర్లకు చైల్డ్‌కేర్ లీవ్ (2సం॥లు) మంజూరు చేయాలి.
13. 1991-1995 మధ్య అపాయింట్ అయిన స్పెషల్ టీచర్ల సర్వీస్‌కి జి.ఓ.119 వర్తింప చేయాలి.
14. మున్సిపల్ టీచర్లకు జిపిఎఫ్ పథకాన్ని వర్తింప చేయాలి.
15. మున్సిపల్ ఉపాధ్యాయుల జీతాలపై ప్రీ ఆడిట్ తొలగించాలి.
16. హైస్కూళ్ళలో బోధనేతర సిబ్బందిని నియమించాలి.

Ch. Ravi

**(సి.హెచ్.రవి)**
కార్యదర్శి

**(ఐ. వెంకటేశ్వర రావు)**
ప్రధానకార్యదర్శి